www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక



| సంపుటి : 14 | సంచిక : 63 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26,మంగళవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 63 | Rangareddy | Editor : Yela Purushotham | 26,Tuesday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మహిళా సంఘాలకు అందించే ఇందిరమ్మ చీరల డిజైన్లను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, 25 మే (నగర నిజం) :మహిళా సంఘాలకు పంపిణీ చేయనున్న ఇందిరమ్మ చీరల కొత్త డిజైన్లను తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ ఏడాది పంపిణీ చేయనున్న ఇందిరమ్మ చీరలకు చిలక ఆకుపచ్చ రంగుతో పాటు మెరూన్ అంచును ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. గతంలో ఒకే తరహా రంగులు, డిజైన్లు కొనసాగిన నేపథ్యంలో ప్రతి ఏడాది కొత్త నమూనాలతో చీరలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మంది మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా మహిలా శక్తి సూపర్ బజార్లు, గోదాములు, రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణ-కర్ణాటక మధ్య కృష్ణా జలాల వినియోగంపై సానుకూల చర్చలు

హైదరాబాద్, 25 మే (నగర నిజం) :తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల మధ్య సాగునీరు, త్రాగునీటి వినియోగ అంశాలపై సానుకూల వాతావరణంలో విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖామంత్రి బోసురాజుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి, రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి, రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి, వంశీకృష్ణతో పాటు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వకంగా చర్చలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో చేపట్టే విధానాలు రెండు రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాగునీటి, త్రాగునీటి హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని కర్ణాటక ప్రతినిధులకు స్పష్టంగా వివరించినట్లు తెలిపారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై కూలంకషంగా



చర్చించినట్లు వెల్లడించారు.తెలంగాణ రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంతర్ రాష్ట్ర సమన్వయంతో శాశ్వత పరిష్కార మార్గాలపై ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు.కృష్ణా జలాల సమన్యాయ వినియోగంలో రాష్ట్ర హక్కులను కాపాడుతూ, రెండు రాష్ట్రాలకు ఉపయోగపడే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉభయ రాష్ట్రాల మధ్య జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి తెలియజేసి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.




## ప్రజావాణికి 101 ఫిర్యాదులు



రంగారెడ్డి, మే 26 (నగర నిజం) : సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 101 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 37 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 64 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 101 వినతులు స్వీకరించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో ఆరోగ్య రక్షణ సాధ్యం

## మహిళా వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి, 25 మే (నగర నిజం) : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పోషకాహార మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించిన కలెక్టర్ వివిధ ప్రాజెక్టుల నుంచి ప్రదర్శించిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూసి అభినందించారు. గర్భిణీ మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇలాంటి పోషకాహారాన్ని అందించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి వారం ఒక్కో అంశంపై కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అదే విధంగా మహిళా వారోత్సవాలను కూడా సమిష్టిగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. నాణ్యమైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవని, సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని వినియోగించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అంగన్‌వాడీ సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు పోషక విలువలతో కూడిన బలవర్ధక ఆహారాన్ని అందిస్తోందని తెలిపారు. పోషకాహార మేళా ద్వారా ప్రజలకు, అధికారులకు అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు.

అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని చెప్పారు.



నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు.మహిళా వారోత్సవాల్లో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్‌వాడీ లబ్ధిదారులు, తల్లిదండ్రులతో వంటల పోటీలు నిర్వహించారు. స్టాల్స్‌లో తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్లతో తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలు, పోషకాహారం వల్ల కలిగే లాభాలపై చార్టుల ద్వారా అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సహకారంతో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేశారు. వంటల పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పీడీ డీఆర్‌డీఓ శ్రీలత, సీపీఓ సౌమ్య, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, పీడీ మెప్మా, సీడీపీఓ శాంతికుమారి, వివిధ ప్రాజెక్టుల సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డీడబ్ల్యూఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన బాల సంస్కార్ -2026 వేసవి శిబిరం




**హన్మకొండ మే 25:** బాల సంస్కార్ -2026 వేసవి శిబిరం ముగింపు వేడుక జయప్రదం శ్రీ రామకృష్ణ సేవ సమితి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించబడిన బాలసంస్కార్ - 2026 నేడు ముగింపు వేడుకతో జయప్రదమైంది. నేటి మాతృ పితృ పాదపూజ మహోత్సవంలో చిన్నారులు నేర్చుకున్న యోగ-ధ్యానం, సాంస్కృతిక ప్రదర్శనలు, సంస్కృత భాష అధ్యయనం,శ్లోక గీతి తదితర అంశాలను సూక్ష్మంగా ప్రదర్శించడం జరిగింది. సమితి అధ్యక్షులు కటంగురు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు చైతన్య సంస్కృత అధ్యాపకులు పేట శ్రీనివాస్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో నేటి వేడుక ప్రారంభమైంది.నాయిని విశాల్ ట్రస్ట్ ధర్మకర్త దేవన విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా విచ్చేసి వివేకానంద నాబోటి యువతకు స్ఫూర్తి ప్రదాత యని, వారిని ఆదర్శంగా తీసుకున్న బాల-బాలికలు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని, చిన్నారుల విన్యాసాలు, ప్రదర్శించిన అంశాలు మనసుకు ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు.పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర గూర్చి ప్రముఖ మానసిక నిపుణులు శివప్రసాద్ గారు ప్రధాన వక్తగా హాజరై పిల్లల పోషకులకు మార్గదర్శనం చేశారు. సమితి ఆశయాలను కార్యక్రమాలను వాటి నిర్వహణ ఆవశ్యకత గురించి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి వివరించారు. ప్రభు చైతన్య మాట్లాడుతూ పిల్లల్లో సంస్కారాలు నింపాలంటే తల్లి ఒక భక్తురాలిగా తండ్రి ఒక యోగిలా గురువు ఒక జ్ఞానిలా ఉన్నప్పుడే పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దగలరని అన్నారు. నేడు సాహితీ-సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు, ప్రదర్శనలు చేసిన చిన్నారులకు జ్ఞాపికలను, మూర్తిత్రయ భావజాల సాహిత్యాన్నిబహుకరించారు. సేవా సమితి క్రియాశీల సభ్యులు చిదర అంజనీ దేవి, పడిదల అనిత, పూలమ్మ, లక్ష్మిదేవి, లక్ష్మి రావు, కె.వి.రావు, సూర్య, కార్యకర్తలు అనిల్, రఘు, నరేష్ శ్రీకాంత్, గణేష్, పిల్లల తల్లి-తండు)లు, తదితర పరిసర కాలనీల వాసులు సుమారు 250 మంది ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు. చివరగా ప్రసాద పంపిణీ జరిగింది.

## అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..

- జిన్నారం పురపాలిక అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధుల కేటాయింపు..
- మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..
- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..
- జిన్నారం మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



**నగర నిజం సంగారెడ్డి** జిల్లా జిన్నారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివనగర్, రాళ్లకత్వ, రాళ్లకత్వ తండా, సోలక్పల్లి, అండూర్, ఇమామ్ నగర్, ఊట్ల, దాదిగూడెం, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, నల్తూరు, కొర్లకుంట వార్డుల్లో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గంతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 75 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రజల నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని.. వారి నమ్మకానికి అనుగుణంగా వచ్చే ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాలకవర్గం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వామపక్షాలు

సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వామపక్షాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సచివాలయంలో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా సీఎంతో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీల నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడం తప్ప కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా తాము కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగ అంశాలపైనా వారి మధ్య చర్చ జరిగింది. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లారని, దీంతో కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడంలేదని చెప్పారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు.

## తూప్రాన్ డివిజనల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

- సబ్ హెడ్‌లైన్
- భూ సమస్యలపై వివిధ గ్రామాల ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ



**మెదక్ బ్యూరో : నగర నిజం:** మెదక్ జిల్లా తూప్రాన్ డివిజనల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయంలో డి ఏ ఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో విద్యుత్ ఏ డి ఇ శ్రీనివాస్, ఎఫ్ ఆర్ ఓ అంబర్ సింగ్ , ఆర్ అండ్ బి డి ఇ, డివిజనల్ సర్వేయర్ సుజాత, డిప్యూటీ డిఎంహెచ్ఓ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. అధికారులు ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 'ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి'



- మేడిపల్లి 10వ వార్డు సభ్యురాలు కలకొండ పద్మ - బీరప్ప
- పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రూ.1 లక్షా విరాళం

**ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) :** ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నక్కర్త మేడిపల్లి 10వ వార్డు సభ్యురాలు కలకొండ పద్మ - బీరప్ప అన్నారు. యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి దేవాలయ పున:నిర్మాణానికి గ్రామ 10వ వార్డు సభ్యురాలు కలకొండ పద్మ - బీరప్ప భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారం తమ నివాసంలోని తమ సొంత నిధులు రూ.1 లక్షా రూపాయలను గ్రామస్తులకు, ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కులాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్నట్లు తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో మెలగాలని, సిరిసంపదలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తే, ఆ భగవంతుడు మనలను చల్లగా చూస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో ఆలయాల నిర్మాణాలకు తమ వంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ పున:నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు కలకొండ పద్మ - బీరప్ప ను శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోచమ్మ తల్లి దీవెనలు ఆ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



- మంత్రి కొండా సురేఖ
- పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్ - మంత్రి దామోదర రాజనర్సింహ

**నగర నిజం సంగారెడ్డి, మే,25:** అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్టోర్నమెంట్-సీజన్2విజేతలకుబహుమతుల ప్రదానం

- ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి మే 25 :**సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్-11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

### "క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు-ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.




### ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దరఖాస్తులను పెండింగులో ఉంచొద్దు

- ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి ప్రతినిధి, మే 25 ( నగరనిజం ) :** జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (101) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-37, ఇతర శాఖలు -64 , మొత్తం దరఖస్తులు 101 అందినట్లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్దే మా లక్ష్యం గ్రామంలో సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడతాం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్.



**మోయినాబాద్, మే 25 (నగర నిజం):** రెండు రోజులుగా గ్రామంలో నీటి సమస్య ఉండడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ వెంటనే స్పందించి గ్రామంలో నీటి సమస్యలు తీర్చడానికి చర్యలు చేపట్టారు. వేసవి కాలం దృష్టిలో ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామంలో నూతన బోరును గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మరియు వార్డు సభ్యుల తో కలిసి శ్రీరామ్ రెడ్డి కాలనీలో నూతన బోరును వెయ్యడం జరిగింది. నీటి సమస్యలు తీర్చడానికి గ్రామ సర్పంచ్ నూతన బోరు మోటార్ ను వేయడంతో గ్రామస్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాటలతో కాలయాపన చేయకుండా చేతలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కష్టపడతామని తెలిపారు. గ్రామ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు తీర్చుకుంటూ ముందుకు వెళ్తామని వారు స్పష్టం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





- యువజన & క్రీడల శాఖ 99 రోజుల కార్యాచరణకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన
- యువత శక్తికి దిశా నిర్దేశం చేసిన "యువజన & క్రీడల వారోత్సవాలు"
- క్రీడలు -నైపుణ్యం -నాయకత్వం -ఉపాధి...

### ఆరు రోజుల మహోత్సవం విజయవంతం

**హైద్రాబాద్ మే 25 :** తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన 99 రోజుల కార్యాచరణలో యువజన & క్రీడల శాఖ చేపట్టిన "యువజన & క్రీడల వారోత్సవాలు" రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందాయి.మే 18 నుండి 23 వరకు నిర్వహించిన ఈ ఆరు రోజుల కార్యక్రమాలు యువతలో శారీరక దారుఢ్యం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే కాకుండా క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి.రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించగా యువజన సంఘాలు, క్రీడాకారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు సాధారణ ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

### మే 18"ఫిట్ & యాక్టివ్ తెలంగాణ"తో ఉత్సాహభరిత ఆరంభం

వారోత్సవాల తొలి రోజు "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ" పేరిట రాష్ట్రవ్యాప్తంగా మారథాన్‌లు, వాక్‌థాన్‌లు, యోగా, ధ్యానం, ఏరోబిక్స్, జుంబా కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి.హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో జరిగిన 5 కిలోమీటర్ల మారథాన్‌కు యువత పెద్ద సంఖ్యలో హాజరైంది. జిల్లా కేంద్రాల్లో మారథాన్‌లు, మండల కేంద్రాల్లో వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించగా కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజాప్రతినిధులు స్వయంగా పాల్గొని యువతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

### మే 19: కెరీర్ & నైపుణ్యాభివృద్ధి దినోత్సవం

యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేయాలనే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ ప్రోగ్రాములు, అగ్నివీర్ నియామకాలపై రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రత్యేక వర్చువల్ సెషన్‌లు నిర్వహించారు.

విద్యార్థులు, యువత భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి పాల్గొని "ఫిజికల్ లిటరసీ" ప్రాధాన్యంపై చేసిన సందేశం యువతలో చైతన్యాన్ని నింపింది.

### మే 20: యువజన నాయకత్వ సమ్మేళనంలిలో యువత ఆలోచనలకు వేదిక

యువతలో నాయకత్వం, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించేందుకు "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్" మరియు "యువజన పార్లమెంట్ సమావేశాలు" నిర్వహించారు.విద్యాసంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో యువత సామాజిక అంశాలపై చర్చలు జరిపింది.సోషల్ మీడియా ప్రభావం, క్రీడల ద్వారా నైపుణ్యాల పెంపుదల, కుటుంబం – – కెరీర్ సమతుల్యత, యువతకు అందుబాటులో ఉన్న క్రీడా అవకాశాలపై విద్యార్థులు, యువకులు చర్చాగోష్టులు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### మే 21: "ప్లే & పార్టిసిపేట్ - స్పోర్ట్స్ డే"

రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్టేడియాలు, క్రీడా మైదానాల్లో క్రీడా మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించి యువతలో సామూహిక భాగస్వామ్యాన్ని పెంపొందించారు.జిల్లా యువజన మరియు క్రీడాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి స్వయంగా క్రీడల్లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించడం విశేషంగా నిలిచింది.

### మే 22: "సర్వ్ & సపోర్ట్"తో స్వచ్ఛ తెలంగాణకు యువత అంకితం

యువతలో సామాజిక బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీడా మైదానాలు, పార్కులు, చెరువులు, ఓపెన్ ప్రదేశాల్లో యువజన స్వచ్ఛంద సేవకులు, క్రీడాకారులు, ఎన్‌జీవోలు, ప్రజాప్రతినిధులు కలిసి శ్రమదానం చేశారు.

ఎల్.బి. స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

### మే 23: "ఉద్యోగ సాధన"తో వేలాది యువతకు అవకాశాలు

వారోత్సవాల చివరి రోజు యువతకు ఉపాధి అవకాశాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించారు.

మే 1 నుండి 12 వరకు వివిధ జిల్లాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో దాదాపు 40 వేల మంది యువకులు నమోదు చేసుకోగా, 22 వేల మందికి పైగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

ఇందులో 11,200 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ కాగా, దాదాపు 5,700 మందికి వివిధ సంస్థల నుండి నియామక పత్రాలు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అదేవిధంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.

### రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన నిర్వహణ

33 జిల్లాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల సమన్వయం, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతమయ్యాయి.ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అధికారులు, సిబ్బందిని అభినందించారు.యువతే తెలంగాణ భవిష్యత్తు అనే నినాదానికి అర్థవంతమైన రూపం ఇచ్చిన ఈ వారోత్సవాలు యువ శక్తిని సమాజాభివృద్ధి దిశగా మళ్లించిన స్ఫూర్తిదాయక కార్యక్రమాలుగా నిలిచాయి.

## నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై

# సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం



**న్యూ డిల్లి మే 25 :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

## సామాన్యుడి ప్రార్ధన : పి ఎమ్ వో స్పందన

- ప్రధానికి "పొగాకు నియంత్రణ" అభ్యర్థన
- స్కూళ్లు కాలేజీల వద్ద టుబాకో కంట్రోల్‌లి
- పి ఎమ్ వో స్పందన పట్ల మాచన రఘునందన్ హర్షం



**హైద్రాబాద్ మే 25 :**"హానరబుల్ ప్రైమ్ మినిస్టర్ మోదీ జీ.. ప్లీజ్..బ్యాన్ టుబాకో ప్రొడక్ట్స్ సేల్ ఎట్ స్కూల్స్ & కాలేజ్" అంటూ.. ప్రార్థించిన ఓ సామాన్యుడి మొర ను ప్రధాని కార్యాలయం ఆలకించింది. మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా,టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పి ఎమ్ వో కు లేఖ పంపారు.దీనిపై స్పందించిన ప్రధానమంత్రి కార్యాలయం ప్రాధాన్య క్రమం లో ఈ అంశాన్ని పరిశీలించేందుకు స్వీకరిస్తున్నట్టు మాచన రఘునందన్ కు సమాచారం అందించింది.

### "మాచన" హర్షం

ఒక లేఖ ను ప్రాధానమంత్రి కార్యాలయానికి పంపడం సాధారణం.కానీ అది అక్కడ అందినా..దానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం అనేది అరుదు..అందునా.. ప్రధాని కార్యాలయ పరిశీలన లో..ఎన్నో విషయాలు ఉండగా.. టుబాకో కంట్రోల్ ఆవశ్యకత ను వివరిస్తూ..తను చేసిన సూచన ను ప్రాధాన్య క్రమం లో స్వీకరించడం, ఆ విషయాన్ని తనకు తెలియపరచడం పట్ల టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. ప్రాధాన మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఈ స్పందన చూస్తుంటే..ఖచ్చితంగా..పి ఎమ్ వో..ఓ గొప్ప నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని మాచన రఘునందన్ ఆశా భావం వ్యక్తం చేశారు. స్కూళ్లు కాలేజీల వద్ద "నో స్మోకింగ్ జోన్" లు గా ప్రకటించడం, టుబాకో కంట్రోల్ దిశ గా భారత దేశం తీసుకునే ఓ అసాధారణ నిర్ణయం గా నిలుస్తుందని రఘునందన్ అభిప్రాయపడ్డారు.

# వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రం

- ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,
- "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో

**ఎన్. రాంచందర్ రావు ఫైర్.**



**హైద్రాబాద్ (పరిగి) మే 25 :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస – బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) ని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసం చులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాం గం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస – బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం. అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు చేదోడు,వాదోడుగా ఉంటా

- ఎన్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు

**నవీన్ రెడ్డి**





**ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) :** మృతి చెందిన బాధిత కుటుంబాలకు చేదోడు,వాదోడుగా ఉంటానని ఎన్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి అన్నారు. యాచారం మండలం పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన నల్లోల రామచంద్రయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. అదేవిధంగా గున్ గల్ గ్రామానికి చెందిన గిరామోని కిరణ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి సోమవారం మృతుదేలా భౌతిక కాయలపై పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరు కుటుంబాలకు తమ వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ... బాధితులు మృతి చెందడం ఎంతో బాధాకరం అన్నారు. మృతి చెందిన పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కడు పేదరికంలో పుట్టిన నిరుపేద కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఎల్లపుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నవీన్ రెడ్డికి పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

- ధరలు పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం
- కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ పుప్పాల శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) :** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 5 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని కుర్మపల్లి గ్రామ ఉపసర్పంచ్ పుప్పాల శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు కూడా పెరిగే అవకాశం ఉందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం వల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

# రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారు

- పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్,నగర నిజం:** అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని వినియోగదారులకు బదలాయిస్తున్నాయి. ఈరోజు మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు గత రెండు వారాల్లో పలుమార్లు పెరిగాయి. దీంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.102.12, లీటర్ డీజిల్ రూ.95.25గా, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయని మండిపడ్డారు. 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41గా ఉంటే ఇప్పుడు రూ.102.12కు చేరుకుందని గుర్తు చేశారు. రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని హెచ్చరించారు. గత పన్నెండేళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు పెరిగినట్లు చెప్పారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తోందని అన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా వారోత్సవాలు**



**రంగారెడ్డి ప్రతినిధి, మే 25 ( నగరనిజం ) :** పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమార్థవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడు కోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్దతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు. మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్దిదారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లుకు సంబందించిన ఆహార పదార్దాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జీఎం శ్రీలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతికుమారి, 7 ప్రాజెక్టుల సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడీ చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం

- పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి
- పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శుల సమావేశం



**ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) :** వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడి చేస్తున్న, సర్కార్ పట్టించుకోకుండా చోద్యం చేస్తోందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. సోమవారం ఇబ్రహీం పట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన సీపీఎం శాఖ కార్యదర్శుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నా రనిన్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల వడ్ల కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల ఎగుమతి చేయక నెలలు గడుస్తున్నా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్నారని , మిల్లర్ల యాజమాన్యం ఒక్క లారీ దిగుమతి కోసం రోజుల తరబడి సమయం తీసుకోవడంతో లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతుందని అన్నారు. జిల్లా రైతాంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు రాజకీయ నాయకులగా ప్రకటనలు ఇస్తున్నారని న్నారు. వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని వడ్ల కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలు విషయంలోతీరు మార్చుకోవాలని, లారీల కొరతను లేకుండా చూడాలని, జిల్లా యంత్రాంగం స్పందించి వడ్ల కొనుగోలును వేగవంతంగా చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యుద్ధం నేపథ్యంలో అనేక నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలపై పడుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచడం మూలంగా ప్రజల పై పెనుబరం పడుతుందన్నారు. మరోపక్క ధరల భారం నుండి ప్రజానీకం బయట పడాల ంటే పొదుపు చర్యలు పాటించాలని మోడీ చెప్ప డం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్, చంద్రమోహన్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, అలంపల్లి నర్సింహ, పి.అంజయ్య, ఎన్.శ్యామ్ సుందర్, సి హెచ్.బుగ్గరాములు, జంగయ్య, కిసరి నర్సిరెడ్డి, గోరెంకల నర్సింహా, నాయకులు ఎల్లేష్, ముసల య్య, కె. శారదా, టి.నర్సింహా, వెంకన్న, శాఖ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఆరు గ్యారంటీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

- నిరుద్యోగుల హామీలు నీట మూటలేనా ?
- కాగజ్ ఘట్ గ్రామ ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్



**ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం )** : విద్యతో పాటు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని కాగజ్ ఘట్ గ్రామ ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఏఐసీసీ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి తమ ప్రభుత్వం వస్తే జాబ్ నోటిఫికేషన్లు వేస్తామని, నిరుద్యోగులకు రూ. 4వేల భృతి ఇస్తామని హామి ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్ల కాలంలో నిరుద్యోగ భృతి చెల్లించిన దాఖలాలు లేవన్నారు. విద్యాశాఖ వల్ల ఆ శాఖకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, ఉపాధ్యాయులకు కనీసం టాయిలెట్లు కూడా లేవని, సౌకర్యాలు లేక విద్యావ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగ భృతి అందజేయాలని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. విధ్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# కూకట్‌పల్లి ప్రజలను పదేళ్లు మోసం చేసిన బీఆర్ఎస్‌కు అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు లేదు

- మదన్ మోహన్



**కుత్బుల్లాపూర్, మే 25 (నగర నిజం ప్రతినిధి):** కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలను పదేళ్లపాటు మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లా డటం హాస్యాస్పదంగా ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాజీ మంత్రి కేటీఆర్‌తో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు "అభివృద్ధి అంతా మేమే చేశాం" అంటూ గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు వాస్తవానికి ప్రజలకు ఇచ్చింది బూటకపు హామీలు మాత్రమేనని అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గంలో లక్షా 35 వేల మంది డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం వందల సంఖ్యలో మాత్రమే ఇళ్లు మంజూరు చేయడం మాధవరం కృష్ణారావు అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తయినా, అర్హులైన పేదలకు వాటిని అందించకుండా రాజకీయ అనుచరులకు కేటాయించేం దుకే ఆలస్యం చేశారని ఆరోపించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు నిలువనీడ కల్పించకుండా నట్టేట ముంచిన ఘనత కృష్ణారావుదేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో "దళిత బంధు" పేరుతో దళితుల ఓట్లు పొందిన బీఆర్ఎస్ నాయకులు, తర్వాత అదే దళిత సమా జాన్ని పూర్తిగా విస్మరించారని మదన్ మోహన్ ఆరోపిం చారు. అందుకే కూకట్‌పల్లి ప్రజలు కృష్ణారావును "దళిత ద్రోహి"గా గుర్తుంచుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ వినతి





**మేడ్చల్, మే 25 (నగర నిజం):**మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మేడ్చల్ సర్కిల్ ఉప కమిషనర్ ఎన్. సుధాంశుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ గతంలో మేడ్చల్ గ్రామపంచాయతీ, తరువాత మున్సిపాలిటీ, ప్రస్తుతం జీహెచ్ఎంసీలో విలీనం అయినప్పటికీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులుగా, మున్సిపల్ కార్మికులుగా, ప్రస్తుతం జీహెచ్ఎంసీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. గత ఆరు నెలలుగా కార్మికుల భవిష్య నిధి డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. అలాగే వృత్తి పన్ను పేరిట రూ. 535, ఆదాయపు పన్ను పేరిట రూ. 400 చొప్పున జీతాల నుంచి కోతలు విధించడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్కువ జీతాల నుంచే ఈ విధంగా కోతలు విధించడం అన్యాయమని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవి**

మేడ్చల్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి.

కనీస వేతనంగా నెలకు రూ. 26 వేల జీతం చెల్లించాలి.

జీహెచ్ఎంసీ కార్మికులకు అమలులో ఉన్న వేతనాలను మేడ్చల్ సర్కిల్ కార్మికులకు కూడా అమలు చేయాలి.

ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ. 25 లక్షల బీమా పథకం ప్రవేశపెట్టాలి.

60 ఏళ్లు పైబడిన కార్మికులను తొలగించే సమయంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, పదవీ విరమణ ప్రయోజనాలుగా రూ. 10 లక్షలు, వారసులు లేని వారికి రూ. 15 లక్షలు అందించాలి.

ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ఇవ్వాలి.

శానిటేషన్ కార్మికులు, జవాన్లు, పనుల పర్యవేక్షకులకు పదోన్నతులు కల్పించాలి.

డబుల్ బెడ్‌రూం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

బయోమెట్రిక్ హాజరు విధానంలో మార్పులు చేసి పని ప్రదేశాల వద్దనే ఒక్కసారి హాజరు నమోదు చేసే విధానం అమలు చేయాలి.

వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప కమిషనర్ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్. మల్లేష్, గణేష్, ఎం. మల్లేష్, రవి, లక్ష్మారెడ్డి, మధు, సంతోష్, రాజు, శ్రీకాంత్, రాము, ఎం. మహేష్, బిక్షపతి, శివ, లక్ష్మణ్, వెంకటయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా ఈపీఎల్ సీజన్-3 ప్రారంభోత్సవం





- యువ క్రికెటర్లలో జోష్ నింపిన ఐపీఎల్ తరహా ప్లేయర్స్ వేలం కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, మే 25 (నగర నిజం ప్రతినిధి):** మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్ వేదికగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ (సీఓఈసీ) మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపీఎల్ సీజన్-3 ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, క్రీడా ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ గారు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ గారు ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావనతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఈపీఎల్ టోర్నమెంట్ ఇప్పటికే స్థానిక యువ క్రికెటర్లకు ప్రతిష్టాత్మక వేదికగా మారిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సీజన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఐపీఎల్ తరహా ప్లేయర్స్ వేలం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆటగాళ్ల ప్రతిభ ఆధారంగా ఏ ప్లస్, ఏ, బీ విభాగాలుగా వర్గీకరించి నాలుగు జట్లలో ఎంపిక చేయడం ద్వారా ప్రొఫెషనల్ లీగ్ తరహా వాతావరణాన్ని సృష్టించారు. ఈ వినూత్న విధానం యువ ఆటగాళ్లలో అపార ఉత్సాహం, పోటీతత్వాన్ని పెంపొందించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ గారు మాట్లాడుతూ, "క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పోరాటస్ఫూర్తిని పెంపొందిస్తాయి. యువ క్రికెటర్లకు ఇలాంటి అద్భుతమైన వేదికను అందిస్తున్న సీఓఈసీ అకాడమీ నిర్వాహకులు అభినందనీయులు.

# నేరాలు చేయాలంటేనే భయపడేలా శిక్షించాలి

- మహిళలు, చిన్నారులపై నేరాల్లో కఠినంగా వ్యవహరించాలన్న సీఎం విజయ్



**హైదరాబాద్,నగర నిజం:** తీవ్రమైన నేరాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల విషయంలో కేసులను తక్షణమే నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ పోలీసు అధికారులను ఆదేశించారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. నేడు రాష్ట్ర సచివాలయంలో శాంతిభద్రతలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం విజయ్ మాట్లాడుతూ.. లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల విచారణలో జాప్యం జరగకూడదని అన్నారు. చట్టపరమైన చర్యలను అనుసరించి, దోషులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి, నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితే, భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయడానికి ఇతరులు భయపడతారని ఆయన అభిప్రాయపడ్డారు. జాప్యం లేకుండా దర్యాప్తు సంస్థలు, సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించారు. నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం కూడా చాలా ముఖ్యమని ఆయన నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. సాయికుమార్, హోం శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. మణివాసన్, అడ్వకేట్ జనరల్ విజయ్ నారాయణ్, డీజీపీ డాక్టర్ సందీప్ రాయ్ రాథోడ్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏనుగు దిగి కారెక్కిన బీఎస్పీ నేత యాపచెట్టు యాదగిరి

- గులాబీ నేత రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న యాదగిరి



**రాజేంద్రనగర్, మే 25 (నగరనిజం ప్రతినిధి)** బీఎస్పీ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు యాపచెట్టు యాదగిరి ఆ పార్టీకి రాజీనామా చేసి గులాబీ గూటికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ శంషాబాద్,కొత్వాల్ గూడ డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో, బీఆర్ ఎస్ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను రెడ్డి,119 కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన,పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షం లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం నాడు తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ లో చేరిన బీఎస్పీ నేత యాపచెట్టు యాదగిరి కి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యాదగిరి తో పాటు ఆయన అనుచరులు ఎన్. బాలా ప్రసాద్, డి. విజయేందర్,ఎస్. నవీన్, సీహెచ్ సుధాకర్, ఎం. దయాకర్,వై. మల్లేష్, డి. భాను,టి. రుకుమేదర్, డి. పవన్, ఎన్. ప్రకాష్,డి. సతీష్,డి. శివ,సీహెచ్. కార్తీక్, వై. గణేష్,సీహెచ్ గణేష్,సీహెచ్ వంశీ తదితర నేతలు బీఎస్పీ పార్టీకి గుడ్ బై చెప్పి గులాబీ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... వారిని బీఆర్ ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్తీక్ రెడ్డి.. బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన యాపచెట్టు యాదగిరి తో పాటు ఆయన అనుచరులకు అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ జెండా రెపరెపలాడేలా పార్టీ గెలుపు కోసం నేతలంతా సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను రెడ్డి, కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్,118 డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ యాదవ్,పార్టీ నేతలు రాహుల్ అప్ప,బాత్కు మహేష్,బిక్షపతి యాదవ్,మహేందర్,జయ కృష్ణ, ఎం. శ్రీనివాస్,బక్క శ్రీకాంత్,చిల కమ్రి పరందాములు,ఆర్. రమేష్,వెంకట్ రెడ్డి,హనుమంత్ ముదిరాజ్,అరవింద్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామానుజాపూర్ లో అక్రమ వెంచర్‌లో నిర్మాణాల కూల్చివేత





- జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా జోరుగా అక్రమ వెంచర్, అక్రమ నిర్మాణాలు
- భారీగా పోలీసు బలగాలని మోహరించి కూల్చివేతలు చేపట్టిన గ్రామపంచాయతీ అధికారులు

**రాజేంద్రనగర్, మే 25 (నగరనిజం ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ వెంచర్ పై అధికారులు చర్యలు చేపట్టారు. ఇలాంటి అనుమతులు లేకుండా వెంచర్ చేయడంతో పాటు అక్రమ వెంచర్ లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను సైతం అధికారులు కూల్చివేశారు. జీవో 111 నిబంధనల కారణంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తో పాటు మండలం లో ఎక్కడ కూడా ఎలాంటి నిర్మాణాలకు గానీ, రియల్ ఎస్టేట్ వెంచర్లకు గానీ అనుమతులు లేవు. అయితే ధనార్జనే ధ్యేయంగా పెట్టుకుంటున్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రజా ప్రతినిధులను మచ్చిక చేసుకొని దొడ్డి దారిన వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలం గ్రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 365 లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్ చేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నుండి ఎలాంటి భవన నిర్మాణ అనుమతులు పొందకుండానే అక్రమ వెంచర్ లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ వెంచర్, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడం తో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) రమేష్ అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎంపీఓ ఆదేశాల మేరకు రామానుజాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పంచాయతీ సిబ్బంది సోమవారం నాడు సర్వే నెంబర్ 365 లో చేపట్టిన అక్రమం వెంచర్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. జీఓ 111 నిబంధనలకు విరుద్ధంగా శంషాబాద్ మండలం లో వెంచర్లు గానీ, అక్రమ నిర్మాణాలు గానీ చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎంపీ ఓ రమేష్ హెచ్చరించారు.



# యువతలో క్రీడాస్ఫూర్తిని నింపుతున్న జాలిగం రాకేష్

**హనుమాన్ క్రికెట్ గ్రౌండ్స్‌లో వీకెండ్ టోర్నమెంట్‌కు ఘన స్పందన**






కుత్బుల్లాపూర్, మే 25 (నగర నిజం ప్రతినిధి): యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో హనుమాన్ క్రికెట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వీకెండ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జాలిగం రాకేష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని యువ క్రీడాకారులతో ఉత్సాహంగా గడిపారు.క్రీడా మైదానం మొత్తం యువ ఆటగాళ్ల సందడి, ప్రేక్షకుల కేరింతలతో సందడిగా మారింది. టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్ల మధ్య జరిగిన పోటీలు క్రికెట్ అభిమానులను అలరించాయి. యువ ఆటగాళ్లు ప్రదర్శించిన ప్రతిభ, పోరాటస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన జాలిగం రాకేష్ గారు, క్రికెట్ అనేది కేవలం ఆట మాత్రమే కాదని, అది జీవితానికి అవసరమైన అనేక విలువలను నేర్పించే గొప్ప వేదిక అని అన్నారు. క్రమశిక్షణ, సహనం, ఐక్యత, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారానే యువతలో పెంపొందుతాయని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు పరిమితం అవుతున్న పరిస్థితుల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు వారిని ఆరోగ్యవంతమైన జీవనశైలివైపు నడిపిస్తాయని తెలిపారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంచుతాయని అన్నారు.అలాగే పోటీ తత్వం, జట్టు భావన, పరస్పర గౌరవం వంటి విలువలను క్రికెట్ యువతకు అందిస్తుందని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం క్రీడల ద్వారానే వస్తుందని, భవిష్యత్తులో మంచి నాయకత్వ లక్షణాలు పెరగడానికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ప్రవీణ్, పండు, కిరణ్,

# ప్రతి ఒక్కరూ జనాభా సర్వేలో భాగస్వాములు కావాలి



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ జనాభా సర్వేలో భాగస్వాములు కావాలని రంగాపూర్ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ అన్నారు. సోమవారం మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనాభా సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తూ, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జనాభా సర్వేలో పాల్గొని తమ యొక్క ఇండ్లను నమోదు చేయించుకోవాలని కోరారు. జనాభా సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఇండ్ల నమోదు నిర్వహించడానికి గ్రామానికి ఇద్దరు టీచర్లు, జలాల్మియాపల్లెకు ఒక టీచర్ ను నియమించడ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు శివ, కారోబర్ అంజయ్య, అంగన్వాడి టీచర్ శంకరమ్మ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్. మాదిగ డిమాండ్**



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) మే 25,ఉపాధి హామీ కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ ఉపాధి హామీ మాజీ డైరెక్టర్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు ఉపాధి హామీ కూలీలకు ఎండా తీవ్రతలు అధికంగా ఉన్నందున వారికి అల్పాహారం మంచినీళ్లు మజ్జిగ ప్యాకెట్లు టెంటు ఏర్పాటు చేయాలని పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ తో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకొని ఉపాధి కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని తక్షణమే ఇన్సూరెన్స్ పాలసీని ప్రతి ఒక్కరి పేరున హెల్త్ కార్డు లు అందించాలని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు ఉపాధి కూలీలకు కనీస వేతనం రోజు కి కూలీ 500 రూపాయలు అమలుచేసి పని దినాలు కల్పించాలని పేర్కొన్నారు లేదా మధ్యతరగతి కుటుంబంలో నివసిస్తున్న ప్రతి పేదవారికి జాబ్ కార్డు లు అందించి వారి జీవనోపాధికి ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ నాయకులు ముత్తయ్య వెంకయ్య బాబు వెంకన్న నగేష్ బాబురావు తదితరులు పాల్గొన్నారు

# పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా నేలకొండపల్లి లో ఇటీవల మృతి చెందిన మొగరపు రామ్మోహన్ రావు కుటుంబానికి ఆర్థిక సాయం



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) మే 25,నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మొగరపు రామ్మోహన్ రావు కుటుంబానికి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజలకు కష్టాల్లో అండగా ఉంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిడి వెంకన్న,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని,నాయకులు బొడ్డు బొందయ్య,జెర్రిపోతుల సత్యనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు,పసుపులేటి ఉపేందర్,కూరాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# -ఔటర్‌పై వాహనాలు ఆపొద్దు - శంషాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్

**రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన**

**ఔటర్ రింగ్ రోడ్డు పై వాహనాల పార్కింగ్ పై డ్రైవర్లకు దిశా నిర్దేశం చేసిన ట్రాఫిక్ పోలీసులు**





రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి) శంషాబాద్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని సీఐ ప్రమోద్ కుమార్ చెప్పారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని తొండుపల్లి సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఔటర్ రింగ్ రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేసి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఆరుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు చిన్నారులు ఉండడం అందరినీ కలచివేసింది. ఈ నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీసులు.... వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు సోమవారం నాడు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో రంగంలో దిగిన ట్రాఫిక్ పోలీసులు.... శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద వాహనదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. నిబంధనల ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయరాదని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాల గరిష్ట స్పీడు 120 గా నిర్ణయించిన నేపథ్యంలో వాహనాలు వాయువేగంతో దూసుకెళ్తాయని సీఐ ప్రమోద్ కుమార్ వాహనదారులకు వివరించారు. ఈ తరుణంలో ఔటర్ రింగ్ రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్కింగ్ చేస్తే ప్రమాదాలు సంభవించి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై దిశా, నిర్దేశం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి ఔటర్ రింగ్ రోడ్డు పై వాహనాలు పార్కింగ్ చేస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. అదేవిధంగా ఔటర్ రింగ్ రోడ్డుపై రాంగ్ రూటు ప్రయాణాలు చేయరాదని, స్పీడు లిమిట్ ప్రకారం నిర్దేశిత లైన్ లోనే వాహనాలు నడపాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డుపై అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు జరిగినా, వాహనదారులు ఏదైనా ఇబ్బందులకు గురైనా వెంటనే ఎమర్జెన్సీ 14449 లేదా 18005996699 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.



# తడిసిన వడ్లను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**అందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**బీఆర్ఎస్ యువనేత వనపర్తి బద్రీనాథ్ గుప్తా డిమాండ్**



ఇబ్రహీంపట్నం, మే 25 ( నగరనిజం ) : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డులల్లో వందలాది వడ్ల బస్తాలు తడిసిపోవడం అత్యంత బాధాకరమని మంచాల మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తడిసిన వడ్లను నాణ్యత పేరుతో తిరస్కరించకుండా ప్రత్యేక నిబంధనలతో కొనుగోలు చేయాలని, స్థానిక రైస్ మిల్లర్ల సహకారంతో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మార్కెట్ యార్డులల్లో తాత్కాలిక షెడ్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేసి మిగిలిన ధాన్యాన్ని రక్షించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతు నష్టపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందన్నారు. రైతులను ఆదుకోవడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని బద్రీనాథ్ గుప్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి అందెల శ్రీరాములు యాదవ్

**శిలాఫలకానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు**




బాలాపూర్ మే 25 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి, బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని శంషాబాద్ విమానాశ్రయం ప్రధాన రహదారి లో సర్కిల్ నుండి పహాడీ షరీఫ్ – శ్రీశైలం హైవే వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మహా ధర్నా కార్యక్రమాన్ని మహేశ్వరం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.32 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి 2024లో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసినప్పటికీ దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని పాలాభిషేకం నిర్వహించారు.పనులు ఆలస్యం కావడంతో ఈ మార్గంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల నుండి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వర్షం పడిన సమయంలో రహదారులు పూర్తిగా జలమయం అవుతూ భారీ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని దయనీయ పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆరోపించారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు, జిల్లా నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు

**రైతులకు 394,92 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ**
**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



మెదక్ బ్యూరో: నగర నిజం :పకడ్బందీగా ధాన్యం కొనుగోలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ సోమవారము ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో 2,53,804.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 53,048 రైతుల నుంచి కొనుగోలు చేసి ,35, 688 మంది రైతులకు 394,92 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో చెల్లింపులు జరిగాయన్నారు.రైతులు ఆందోళన గురి కావద్దని , ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ బ్యూరో :నగర నిజం సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 120 పిర్యాదులు స్వీకరించారు.అందులో భూ భారతి 38, పెన్షన్ 19, ఇందిరమ్మ ఇండ్లు కోసం 17, ఇతర 46 మొత్తం 120 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి శాశ్వతంగా దరఖాస్తులను పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారులకు 13 కౌంటర్లు ఏర్పాటు చేసి శాఖల వారిగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు విన్న మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**ఫిర్యాదులపై తక్షణ చర్యలకు సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు**
**బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేస్తామని ఎస్పీ హామీ**
**మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచన.**



మెదక్ బ్యూరో :నగర నిజం : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్‌కు వినిపించారు. ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఆయన, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు.కొన్ని ఫిర్యాదుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడిన ఎస్పీ, వేగంగా స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, దీంతో ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరుగుతోందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు.

# జమ్మాపూర్ గ్రామంలో వచ్చేనెల 7న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మార్పీఎస్ నాయకత్వం




వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో జూన్ 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిచే ప్రారంభం కాబోయే భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకత్వం సోమవారం నాడు పరిశీలించింది. కార్యక్రమంలో బాగంగా సభా వేదిక ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ, భోజనాలు ఏర్పాటు , ప్రచారం, తదితర అంశాలపై ఏర్పాట్లు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు పద్బందీగా జరగాలని కార్యక్రమం కనీవినీ ఎరుగని రీతిలో జరగాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మయ్య మాదిగ , గంధం గట్టయ్య మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. ఎర్రం నాగేంద్రం, మాజీ ఎంపీటీసీ ఎర్రం కురుమయ్య , అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం రాములు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎర్రం ఈ రాములు, ఎర్రం కురుమెందర్, మల్లెపు అంబులెన్స్ గోవిందు, మల్లెపు గోవిందు, ఎర్రం శివయ్య, ఎర్రం సిద్దయ్య ఎర్రం రాంబాబు, ఎర్రం మాధవ్, మల్లెపు రాజు టైలర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం కన్నతండ్రిని వేధించిన ఇద్దరు కుమారులపై కేసు నమోదు

**వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు**
**వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్**





వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 మే–సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లికి చెందిన వృద్ధుడు రంగం హనుమన్న జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్., ని కలిసి తన గోడును వినిపించారు. హనుమన్నకు ముగ్గురు కుమారులు ఉండగా, అందులో ఒకరైన బాలాజీ అనారోగ్యంతో మరణించారని, మిగిలిన ఇద్దరు కుమారులు చిన్న కృష్ణయ్య (హోంగార్డ్) మరియు రాములు (బంగారు వ్యాపారి) తన పేరు మీద ఉన్న భూమిని మొత్తం తమ పేర్లపై రిజిస్టర్ చేయించుకొని ప్రస్తుతం తనను ఇంటికి రానీయకుండా, అన్నం పెట్టకుండా, శారీరకంగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వృద్ధుడి బాధను విన్న జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి హనుమన్నను ఓదార్చి, అతనికి పూర్తి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అనంతరం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేయించి చట్టపరమైన చర్యలకు ఆదేశించారు.అంతేకాకుండా వృద్ధుడి పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించిన ఎస్పీ మేడం, ఆయనను వృద్ధాశ్రమంలో చేర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..తల్లిదండ్రులు జీవితాంతం పిల్లల కోసం కష్టపడతారు. అలాంటి వృద్ధులను ఆస్తుల కోసం వేధించడం, నిర్లక్ష్యం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. వృద్ధులపై ఎలాంటి వేధింపులు జరిగినా పోలీసుశాఖ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటుంది. సమాజంలో పెద్దలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత కన్నతల్లిదండ్రులను వేధించడం, ఇంటి నుంచి వెళ్లగొట్టడం, ఆస్తుల కోసం హింసించడం వంటి అమానుష చర్యలను సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. జీవితాంతం పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అవమానించడం మానవత్వానికే మచ్చ. ఆస్తులను తమ పేర్లపై రాయించుకొని తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. వృద్ధులపై శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధింపులకు పాల్పడే వారెవరైనా ఎంతటి వారైనా ఉపేక్షించము. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలి. వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎవరైనా ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని" జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్., హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు**




మెదక్ బ్యూరో: నగర నిజం :సంగారెడ్డి, మే 25:ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్ విధానంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. గ్రామీణ మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఉపాధి నైపుణ్య శిక్షణ పొందడానికి, వారు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి మహిళా గ్రామ సంఘ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇప్పటికే రూ.60,472 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలను అందించి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం తోడ్పడుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులు, ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.మహిళల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనేమహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ ద్వారా మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చామని తెలిపారు. అనంతరం పలు జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తమ విజయ గాధలను,అనుభవాలను పంచుకున్నారు.సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టిజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, డీఆర్‌డీఓ జ్యోతి, బీడబ్ల్యూఓ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు వీక్షించారు.ద



నగరనిజం
26 మంగళవారం,మే,2026

# బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - పాన్ ఇండియా 2026లో శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

**సినీ నటి ఎస్టర్ నరోన్హా చేతుల మీదుగా సీఈఓ బి. చంద్రశేఖర్ రెడ్డికి అవార్డు ప్రదానం**



హైదరాబాద్, మే 25 (నగర నిజం): హైదరాబాద్‌లో "కె.ఆర్ గ్రూప్ కంపెనీ ఫౌండర్ ఽ సీఈఓ కావలి రమేష్" ఆధ్వర్యంలో నిర్వహించిన "బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ -- పాన్ ఇండియా 2026" కార్యక్రమం ఘనంగా జరిగింది. కె.ఆర్ గ్రూప్ మరియు 101 కంపెనీస్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకకు సినీ నటి ఎస్టర్ నరోన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వ్యాపారవేత్తలకు ఈ సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రముఖ లాజిస్టిక్స్ ఽ కొరియర్ సంస్థ "శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్" వ్యవస్థాపకుడు మరియు సీఈఓ "బి. చంద్రశేఖర్ రెడ్డిని" "ఎస్టర్ నరోన్హా" చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అవార్డు అందజేశారు. లాజిస్టిక్స్ రంగంలో నాణ్యమైన సేవలు, విశ్వసనీయ కొరియర్ సర్వీసులతో వినియోగదారుల మన్ననలు పొందిన శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్ సంస్థకు ఈ అవార్డు రావడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి. చంద్రశేఖర్ రెడ్డికి పలువురు వ్యాపారవేత్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# పనిభారం తగ్గించి..,ఉద్యోగ భద్రత కల్పించి, వేతనం 20వేల. వరకు పెంచాలని..

**మా సమస్యల పరిష్కరించి, డిమాండ్లను నెరవేర్చాలంటున్న వివోఏలు**

**8వ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె....**





నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 25 :వికారాబాద్ జిల్లా వివోఏల సంఘం అధ్యక్షురాలు సుజాతఆదేశాల మేరకు తాండూర్ నియోజకవర్గ స్థాయిలో వివోఏ ల సమస్యలపై సమ్మె నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సావశ్రీట ఎవశ్రీ +తీశీబజూ) స్వయం సహాయక మహిళ సంఘాలకు వారి యొక్క ఆర్థికంగా సామాజికంగా అభ్యున్నతి క్రింది స్థాయిలో గ్రామ సంఘాలలో పని చేస్తున్నటువంటి వివోఏ లము మేము రాష్ట్ర వ్యాప్తంగా 18,745 సిబ్బంది విధులు నిర్వహిస్తున్నాము.చాలీ చాలని వేతనాలతో ఎన్నో ఏళ్లుగా పనిచే స్తున్నా కూడా తమ సమస్యల గురించి పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించి నిరసనలు తెలుపుతున్నాము.అయినా ప్రభుత్వము పట్టించుకోవడం లేదని గ్రామ సంఘం సహాయకులు ఆరోపించారు.మా యొక్క డిమాండ్ల సాధన కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), ఇందిరా క్రాంతి పథం (ఐకే పీ)లో ఆధ్వర్యంలో పనిచేస్తున్న వీఓఏలు చేస్తున్న సమ్మె సోమవారము 8వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా తాండూరు మండల వివోఏ ల అధ్యక్షురాలు దీప, పెద్దముల్ భాగ్యలక్ష్మి, కార్యదర్శి అనంతయ్య, యాలాల అధ్యక్షురాలు ముంతాజ్ బేగంతదితరులు మాట్లాడుతూ మా యొక్క ప్రత్యేక డిమాండ్లువిఓఏ గౌరవ వేతనం రూ. 20,000 వరకు పెంచాలని,అలాగేసెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఎ= పాలసీ వర్తింపజేయాలని,అర్హులైన విఓఏ లకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలని,విఓఏలకు సాధారణ ఇన్సూరెన్స్ ఆరోగ్య బీమా 20 లక్షలు సౌకర్యం కల్పించాలని,ఆన్లైన్ లో పనులు చేయటానికి ట్యాబ్లను, పని భారం తగ్గించి ఉద్యోగ భద్ర కల్పించాలనివిఓఏ జీతాలను వ్యక్తి గత ఖాతాలోకి ప్రతి నెలవారీగా జమ చేయాలని, 58. జి.ఓ. సవరణ చేయాలని వివో ఏలు డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరల పరిస్థితులకు అనుగుణంగా సరిపడ్డ జీతంను వివోఏలకు కల్పించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వివోఏల అధ్యక్షురాలు దీప, పెద్దముల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శి అనంతయ్య, యాలాల మండల అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్, కార్యదర్శి శ్యామల, శాకప్ప తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్‌లో మళ్లీ గులాబీ జోష్.. క్యాడర్‌లో ఫుల్ ఫైర్ నింపిన పైలెట్ రోహిత్ రెడ్డి

**గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగరాలి..**
**కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..**
**రేవంత్ పాలనపై పైలెట్ ఫైర్**
**ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి..**
**సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం**
**తెలంగాణ ఆత్మగౌరవం కోసం మళ్లీ బీఆర్ఎస్‌ను బలపరచాలి..**
**తాండూర్‌లో క్యాడర్ మీటింగ్‌లో జోష్ నింపిన పైలెట్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 25 :వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల్లో జోష్ కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పిలుపుమేరకు తాండూర్ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మణికొండలోని తన నివాసంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండలస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.తాండూర్,యలాల్, పెద్దేముల్, బషీరాబాద్, మండలాల నుంచి పెద్ద ఎత్తున కోఆర్డినేటర్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, హాజరుకావడంతో సమావేశం గులాబీ జోష్‌తో మార్మోగింది. సమావేశానికి విచ్చేసిన తాండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కంచర్ల విప్లవ్ కుమార్, పార్టీ ఇంచార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులకు పైలెట్ రోహిత్ రెడ్డి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడిన పార్టీ బీఆర్ఎస్.. తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్.. ప్రతి ఇంటి గుండెల్లో నిలిచిన పార్టీ కూడా బీఆర్ఎస్ యేఅని స్పష్టం చేశారు.ఇప్పుడు మళ్లీ గ్రామ గ్రామాన, బూత్ బూత్‌కి వెళ్లి పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం వచ్చింది. ప్రతి కార్యకర్త ఒక యోధుడిలా పని చేయాలి. పార్టీ జెండా ప్రతి ఊరిలో రెపరెపలాడాలి అంటూ క్యాడర్‌లో జోష్ నింపారు.కాంగ్రెస్ వాళ్లు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. మాటలు పెద్దగా చెప్తారు కానీ ప్రజలకు చేసింది శూన్యం. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మరో 20 యేండ్లు అధికారంలోకి రాకుండా చేయడంలో రేవంత్ రెడ్డి స్వయంగా సక్సెస్ అయ్యాడు అంటూ ఎద్దేవా చేశారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం సాధారణ కార్యక్రమం కాదు.. ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని మళ్లీ గట్టిగా నిలబెట్టే ఉద్యమం అని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పార్టీ సభ్యత్వం తీసుకునేలా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.ఈసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిమాన్యువల్ ం డిజిటల్‌విధానంలో నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్ కూడా తీసుకురానున్నామని వెల్లడించారు. పార్టీని బూత్ స్థాయి నుంచి పునర్వ్యవస్థీకరించి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.తెలంగాణ ఉద్యమ చరిత్రను యువతకు గుర్తు చేయాలి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లాలి. వికారాబాద్ జిల్లాలోనే అత్యధిక సభ్యత్వ నమోదు తాండూర్ నియోజకవర్గంలో జరగాలి అంటూ కార్యకర్తలకు టార్గెట్ నిర్దేశించారు.ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోనే ఉంటాం. కార్యకర్తలే మా బలం.. ప్రజలే మా ధైర్యం" అంటూ పైలెట్ రోహిత్ రెడ్డి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, తాండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కంచర్ల విప్లవ్ కుమార్, పార్టీ ఇంచార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, కోఆర్డినేటర్లు, నియోజకవర్గ మరియు మండలస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.యన్ రెడ్డి నగర్‌లో ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాల ఏర్పాటుకు స్థల పరిశీలన

**పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సూచన**



ఎల్బీనగర్, మే 25 (నగర నిజం): బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ మరియు సచివాలయం నగర్ ఉమెన్స్ థీమ్ పార్క్‌లలో ఏర్పాటు చేయనున్న నూతన ఓపెన్ జిమ్ మరియు పిల్లల ఆట పరికరాల కోసం కేటాయించిన స్థలాన్ని డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా జిమ్ పరికరాలు, చిన్నారుల ఆట పరికరాలలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనులను ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ సభ్యురాళ్లు వర్ధిని, వాణి, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.ద

# బి.ఎన్.రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్‌లోకి యువత భారీ చేరిక

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం**



ఎల్బీనగర్, మే 25 (నగర నిజం): బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన పలువురు యువకులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీలో చేరిన యువకులకు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. పార్టీలో చేరిన యువకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు కటికరెడ్డి అరవింద్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి, ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, గడ్డం మల్లేష్ గౌడ్, నక్క వెంకటస్వామి, అర్జున్ గౌడ్, మనోజ్ గౌరిశెట్టి, కొంగర మహేష్, కొంగర నరేష్ పాల్గొన్నారు. అలాగే పార్టీలో చేరిన యువకుల్లో సురేష్ రెడ్డి, కిరణ్ నేతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ గా దేవర్ల కార్తీక్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కరీంనగర్లో ఈనెల 22,23, 24 నా నిర్వహించిన ఏబీవీపీ ప్రాంత అభ్యాస వర్గాలో ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ గా దేవర్ల కార్తీక్ ను రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ గారు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ.... నా మీద నమ్మకం ఉంచి వనపర్తి జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి విద్యారంగ సమాస్యలు ఉన్న ఏబీవీపీ దృష్టికి తీసుకు రాగలరని అన్నారు. జిల్లా కన్వీనర్ బాధ్యతపై తోటి స్నేహితులు, ఏబీవీపీ నాయకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## -సుదర్శన మహామంత్ర యాగానికి సిద్ధం కండి -

# అహోబిల జీయర్ స్వామి

**సమతా మూర్తి కేంద్రం లో 11 రోజులపాటు సుదర్శన మహామంత్ర యాగం**

**జాతికి దిశా నిర్దేశం చేసిన అహోబిల జీయర్ స్వామి**

**పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజల్లో మానసిక దృఢ సంకల్పం నింపడానికి చర్యలు**

**ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రజలను మానసికంగా సిద్ధం చేయడానికి యాగానికి సంకల్పించిన త్రిదండి చిన్న జీయర్ స్వామి**

**11 రోజులపాటు కొనసాగనున్న సుదర్శన మహామంత్ర యాగం**





రాజేంద్రనగర్, మే 25(నగరనిజం ప్రతినిధి) పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో ఆర్థిక స్థితిగతులను అధిగమించడానికి ప్రజలు మానసికంగా సంసిద్ధులు కావాలని అహోబిల జీయర్ స్వామి పిలుపునిచ్చారు. పొదుపు మంత్రం పై ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ సవతా మూర్తి కేంద్రం వేదికగా 11 రోజులపాటు మహామంత్ర యాగం నిర్వహించబోతున్నట్లు అహోబిల జీయర్ స్వామి ప్రకటించారు. మే 30 వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఈ మహా మంత్ర యాగం కొనసాగుతుందని అహోబిల జీయర్ స్వామి వెల్లడించారు. ఇరాన్ తో ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న బీకర యుద్ధం నేపథ్యంలో ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు మంత్రాన్ని ఉపదేశించిన విషయం తెలిసిందే. దేశ ప్రజలంతా పొదుపు మంత్రాన్ని పాటించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలను మానసికంగా సిద్ధం చేయడానికి త్రిదండి చిన్న జీయర్ స్వామి కార్యాచరణ మొదలుపెట్టారు. ఈ మేరకు ఆర్థిక ఒత్తిడిలను అధిగమించడానికి, ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి గాను ముచ్చింతల్ లోని సమతా మూర్తి కేంద్రం వేదికగా మహామంత్ర యాగం నిర్వహించబోతున్నట్లు త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రకటించారు. మే 30వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు 11 రోజులపాటు సుదర్శన మంత్ర యాగం నిర్వహించాలని సంకల్పించినట్లు అహోబిల జీయర్ స్వామి తెలిపారు.200 మంది అర్చకుల ఆధ్వర్యంలో ఈ యాగం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో మహామంత్ర సుదర్శన యాగంలో ప్రజలను భాగస్వాములను చేయడానికి త్రిదండి చిన్న జీయర్ స్వామి సంకల్పించారని అహోబిల జీయర్ స్వామి వివరించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 11 రోజులపాటు ఈ యాగం కొనసాగుతుందని స్వామీజీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఈ సుదర్శన మహా మంత్ర యజ్ఞం లో నేరుగా గానీ, సామాజిక మాధ్యమాల ద్వారా కొనసాగే లైవ్ ప్రోగ్రాం ద్వారా భాగస్వాములు కావచ్చునని అహోబిల జీయర్ స్వామి సూచించారు. ఈ మేరకు ప్రతిరోజు ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల లోపు జరిగే సుదర్శన మహామంత్ర యజ్ఞం సందర్భంగా ప్రతిరోజు 108 సార్లు సుదర్శన మంత్రాన్ని జపించాలని ప్రజలకు సూచించారు అహోబిల జీయర్ స్వామి. 11 రోజులపాటు ఈ పవిత్ర యజ్ఞం కొనసాగనున్న నేపథ్యంలో యజ్ఞంలో పాల్గొని ప్రజలు రోజుకు ఒక రూపాయి చొప్పున 11 రూపాయలు చెల్లించాలని, ప్రజలు చెల్లించే 11 రూపాయలను సబుతాపూర్తి కేంద్రంలోని 108 దివ్య దేశాల్లో ధూప దీప నైవేద్యాల కోసం ఉపయోగించడం జరుగుతుందని అహోబిల జీయర్ స్వామి స్పష్టం చేశారు.

# కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా: నగర నిజం మే 25 కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు బోస్ రాజు ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి చాంబర్లో సోమవారం నాడు మంత్రి శ్రీహరి , వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు ఆయనకు అభినందనలు తెలియజేశారు అనంతరం నీటిపారుదల శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయ రంగంలో చైతన్యాన్ని పెంపొందించుకోవాలి



నాగోల్ మే 25 (నగర నిజం) : మహిళలు ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు. ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమాఖ్య (ఐవీఎంఎస్) 11 వ వార్షికోత్సవ వేడుకలు సమాఖ్య ఫౌండర్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష రుద్రాక్ష రుద్రాభిషేకం, లక్ష రుద్రాక్ష అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముఖ్యఅతిథిగా దామోదర గుప్త, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణలు పాల్గొని మాట్లాడుతూ, మహిళలంతా సంఘటితంగా ఉండాలని, ఒకరికొకరూ తోడుగా ఉంటూ సమాజ హితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. లోక కళ్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనియమని అన్నారు. ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమాఖ్య ఫౌండర్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుఖ సంతోషలతో ఉండాలని లక్ష రుద్రాక్ష రుద్రాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. సమాజ నిర్ణయాధికారంలో మహిళల పాత్ర కీలకం కావాలని, రాజకీయంగా చైతన్యవంతులై ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ వాసవి మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకంలో భాగస్వా ములయ్యారు. అధిక మాసం సందర్భంగా 33 మంది బ్రాహ్మణులకు సన్మానం చేసి బట్టలు పెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భూమ కల్పన, అదనపు జనరల్ కార్యదర్శి బాలభద్ర కల్పన, కోశాధికారి కోటగిరి సరిత, ఉపాధ్యక్షులు నాగ సంతోషి, రావుపల్లి పద్మ, స్వాతి, పావని, రేజింతల జ్యోతి, సంధ్యారాణి, బుక్క జ్యోతి, సృజన, చైతన్య రాణి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ పనుల పరిశీలన

## వనపర్తి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం డి సిరాజుద్దీన్ అహ్మద్



వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం , మే 26 (నగర నిజం) : వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని శంకరంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎండి సిరాజుద్దీన్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈడీఎస్సీ కార్పొరేషన్ మండల ప్రత్యేక అధికారిగా పని జరుగుతున్న ప్రదేశాలను తనిఖీ చేశారు.పని ప్రదేశాల్లో కార్మికులకు త్రాగునీరు, షెడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పని ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట సర్పంచ్, ఉప సర్పంచ్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - పాన్ ఇండియా 2026లో శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

**సినీ నటి ఎస్టర్ నరోన్హా చేతుల మీదుగా సీఈఓ బి. చంద్రశేఖర్ రెడ్డికి అవార్డు ప్రదానం**





హైదరాబాద్, మే 25 (నగర నిజం): హైదరాబాద్‌లో "కె.ఆర్ గ్రూప్ కంపెనీ ఫౌండర్ & సీఈఓ కావలి రమేష్" ఆధ్వర్యంలో నిర్వహించిన "బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ – పాన్ ఇండియా 2026" కార్యక్రమం ఘనంగా జరిగింది. కె.ఆర్ గ్రూప్ మరియు 101 కంపెనీస్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకకు సినీ నటి ఎస్టర్ నరోన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వ్యాపారవేత్తలకు ఈ సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రముఖ లాజిస్టిక్స్ & కొరియర్ సంస్థ "శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్" వ్యవస్థాపకుడు మరియు సీఈఓ "బి. చంద్రశేఖర్ రెడ్డిని" "ఎస్టర్ నరోన్హా" చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అవార్డు అందజేశారు. లాజిస్టిక్స్ రంగంలో నాణ్యమైన సేవలు, విశ్వసనీయ కొరియర్ సర్వీసులతో వినియోగదారుల మన్ననలు పొందిన శ్రీ ఓం సాయి ఎక్స్‌ప్రెస్ సంస్థకు ఈ అవార్డు రావడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి. చంద్రశేఖర్ రెడ్డికి పలువురు వ్యాపారవేత్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా చాడా అనితా రెడ్డి నియామకం

**పార్టీ బలోపేతం, యువత అభివృద్ధికి కృషి చేస్తానన్న అనితా రెడ్డి**






ఎల్బీనగర్, మే 25 (నగర నిజం): తెలంగాణ భారతీయ జనతా యువమోర్చా (బిజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా చాడా అనితా రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యువత సమస్యలపై చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న "అనితా రెడ్డికి" ఈ పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దేశ సేవ, యువత అభివృద్ధి పట్ల ఆమె చూపుతున్న అంకితభావం, నాయకత్వ లక్షణాలు పార్టీ గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో యువతను మరింతగా బీజేపీ సిద్ధాంతాల వైపు తీసుకెళ్లేందుకు ఆమె సేవలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీరామ్ నామ్ మహిళా మండల్ ఆధ్వర్యంలో కృష్ణగోపాల్ సేవా సమితి సభ్యులకు ఘన సన్మానం



హైదరాబాద్, 25 మే (నగర నిజం) :"మానవ సేవలోనే మాధవుడు కనిపిస్తాడు" అనే సందేశంతో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణగోపాల్ సేవా సమితి సభ్యులకు బేగంబజార్‌కు చెందిన శ్రీరామ్ నామ్ మహిళా మండల్ సభ్యులు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే సమితి సభ్యులకు మహిళా మండల్ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణగోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సతీష్ యాదవ్, సునీల్ దారాడే తదితరులు పాల్గొన్నారు. మహిళా మండల్ సభ్యులు సమితి ప్రతినిధులను ప్రేమాభిమానాలతో సత్కరించి, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా రుచికరమైన కుల్ఫీలను పంపిణీ చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు ఆనందంగా స్వీకరించి మహిళా మండల్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణగోపాల్ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల శ్రీరామ్ నామ్ మహిళా మండల్ చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళా మండల్‌కు చెందిన అధికారులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సీఐటీయూ వినతి

మేడ్చల్, మే 25 (నగర నిజం):మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మేడ్చల్ సర్కిల్ ఉప కమిషనర్ ఎన్. సుధాంశుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ గతంలో మేడ్చల్ గ్రామపంచాయతీ, తరువాత మున్సిపాలిటీ, ప్రస్తుతం జీహెచ్ఎంసీలో విలీనం అయినప్పటికీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులుగా, మున్సిపల్ కార్మికులుగా, ప్రస్తుతం జీహెచ్ఎంసీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. గత ఆరు నెలలుగా కార్మికుల భవిష్య నిధి డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. అలాగే వృత్తి పన్ను పేరిట రూ.535, ఆదాయపు పన్ను పేరిట రూ.400 చొప్పున జీతాల నుంచి కోతలు విధించడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్కువ జీతాల నుంచే ఈ విధంగా కోతలు విధించడం అన్యాయమని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవి:**

మేడ్చల్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనంగా నెలకు రూ.26 వేల జీతం చెల్లించాలి. జీహెచ్ఎంసీ కార్మికులకు అమలులో ఉన్న వేతనాలను మేడ్చల్ సర్కిల్ కార్మికులకు కూడా అమలు చేయాలి. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల బీమా పథకం ప్రవేశపెట్టాలి. 60 ఏళ్లు పైబడిన కార్మికులను తొలగించే సమయంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, పదవీ విరమణ ప్రయోజనాలుగా రూ.10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15 లక్షలు అందించాలి. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ఇవ్వాలి. శానిటేషన్ కార్మికులు, జవాన్లు, పనుల పర్యవేక్షకులకు పదోన్నతులు కల్పించాలి. డబుల్ బెడ్‌రూం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి. బయోమెట్రిక్ హాజరు విధానంలో మార్పులు చేసి పని ప్రదేశాల వద్దనే ఒక్కసారి హాజరు నమోదు చేసే విధానం అమలు చేయాలి. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప కమిషనర్ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్. మల్లేష్, గణేష్, ఎం. మల్లేష్, రవి, లక్ష్మారెడ్డి, మధు, సంతోష్, రాజు, శ్రీకాంత్, రాము, ఎం. మహేష్, బిక్షపతి, శివ, లక్ష్మణ్, వెంకటయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.




# వీరశైవ లింగాయత్ వధూవరుల పరిచయ వేదిక-2026 పోస్టర్ విడుదల




హైదరాబాద్, 25, మే (నగర నిజం) : హైదరాబాద్ నగరంలో వీరశైవ లింగాయత్ వధూవరుల పరిచయ వేదిక-2026 కార్యక్రమాన్ని జూన్ నెల 28న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అవుటి శంకర్ లింగం తెలిపారు. బాలాపూర్,ఆర్‌సీఐ ఎయిర్‌పోర్ట్ రోడ్, ఎస్‌పీఆర్ కన్వెన్షన్‌లో ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. వీరశైవ లింగాయత్ యువతీ యువకులకు వివాహ సంబంధాల కోసం ఒకే వేదికపై పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వధూవరుల కుటుంబాలు పాల్గొననున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1500గా నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ జూన్ 25గా పేర్కొన్నారు. కార్యక్రమ విజయవంతానికి సమాజ పెద్దలు, యువత, కుటుంబ సభ్యులు సహకరించాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు నిర్వాహకుడు ఆవుటి శంకర్ లింగంను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440654869, 9440625259 నెంబర్లు సంప్రదించగలరని తెలిపారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం హయత్ నగర్ డిపోల వద్ద ధర్నా



హయత్ నగర్, 25 మే (నగర నిజం) : తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సారధ్య కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు హయత్ నగర్ 1, 2 డిపోల ముందు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఆర్‌పీఎస్-2017 అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, ఆర్‌పీఎస్-2021 అరియర్స్‌ను వర్తింపజేయాలని కోరారు. బకాయి ఉన్న లీవ్ ఎన్క్యాష్మెంట్ డబ్బులు, గ్రాట్యుటీ డిఫరెన్స్, లీవ్ ఎన్క్యాష్మెంట్ డిఫరెన్స్ మొత్తాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన రోజే గ్రాట్యుటీ చెల్లించే విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సెటిల్మెంట్ శాలరీ బకాయిలు విడుదల చేయాలని, పీఎఫ్ పెన్షన్ సాంక్షన్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. తిరస్కరించిన పీఎఫ్ దరఖాస్తులను తిరిగి సవరించి ఆమోదించాలని, డీడీలు చెల్లించిన వారందరికీ పీఎఫ్ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఆర్టీసీ మేనేజ్‌మెంట్ మొండి వైఖరి విడనాడాలని, ఆర్టీసీ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగుల కృషి ఎంతో ఉందని నాయకులు పేర్కొన్నారు. తమ కష్టార్జిత డబ్బులను వెంటనే చెల్లించాలని వారు నినాదాలు చేశారు. మహాలక్ష్మి పథకం నిధులను విశ్రాంత ఉద్యోగులకు కూడా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు నారాయణ, కామ్రేడ్ సత్యం, ఈద శంకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాలవంత్ రెడ్డి, మాధవ రెడ్డి, యాదగిరి, రమణ, బాబు రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హయత్ నగర్-1 డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

